**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.15.12.2021**

**పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పంటకాలువ రోడ్డులో శ్రీ లక్ష్మీ నిలయం అపార్ట్ మెంట్‌లో దొంగతనానికి పాల్పడిన నిందితుడు మరియు దొంగిలించిన సొత్తును దాచుటకు సహకరించిన మరో నిందితుడిని అరెస్ట్**

***ఇద్దరు నిందితుల వద్ద నుండి రూ.9,72,500/-లు నగదు మరియు 6.7 గ్రాముల బంగారం స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ది.12.12.2021వ తేదీన విజయవాడ, పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పంట కాలువ రోడ్డులో గల శ్రీ లక్ష్మీ నిలయం అపార్ట్ మెంట్‌లో తలుపు తాళం విరగకొట్టి నేరం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్.నెం.1123/2021 సెక్షన్ 457, 380 ఐ.పి.సి. కేసునమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు జరిగిన నేరంపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరానికి పాల్పడిన నిందితులను త్వరగా పట్టుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఈస్ట్ జోన్ డి.సి.పి. శ్రీ వి.హర్షవర్ధనరాజు గారి పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఏ.డి.సి.పి. శ్రీ కె.శ్రీనివాసరావు, సెంట్రల్ ఏ.సి.పి. శ్రీ ఎస్.ఖాదర్ బాషా, సి.సి.ఎస్. ఏ.సి.పి. శ్రీ సి.హెచ్.శ్రీనివాసరావు గార్ల ఆధ్వర్యంలో సి.సి.ఎస్. మరియు పెనమలూరు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలానికి చేరుకుని నేరం జరిగిన తీరును, క్లూస్‌టీమ్ ద్వారా సేకరించిన ఆధారాలు, సి.సి. కెమెరా ఫుటేజ్ ఆధారంగా మరియు ఇతర ఆధారాలను సేకరించి చుట్టు ప్రక్కల వారిని విచారించగా పోలీస్ వారికి అందిన సమాచారం మేరకు ది.15.12.2021వ తేదీన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో నిందితుడిని ప్రత్యేక బృందాలు వేముల శ్రీనుని గుర్తించి అరెస్ట్ చేసి అతని వద్ద నుండి చోరీకి పాల్పడిన నగదులోని రూ.4,72,500/- నగదు మరియు ఒక బంగారపు ఉంగరం స్వాధీనం చేసుకుని అతను చేసిన నేర అంగీకారం మేరకు మంగళగిరిలో నిందితుని అన్న అయిన వేముల మహేష్ ఇంటిలో దొంగ సొత్తు అని తెలిసి దాచిన మిగిలిన రూ.5 లక్షల నగదును స్వాధీనం చేసుకొని నిందితులు ఇద్దరిని అరెస్ట్ చేయడమైనది.

**<u>నిందితుల వివరాలు:</u>**

1) గుంటూరు జిల్లా, మంగళగిరి, మార్కెండేయ కాలనీకి చెందిన వేముల శ్రీను(30)
2) గుంటూరు జిల్లా, పెద్దకాకాని, శివాలయం వీధికి చెందిన వేముల మహేష్(34)

**<u>నేరం జరిగిన విధానం:</u>**

పెనమలూరు, తులసీనగర్‌లో గల శ్రీలక్ష్మీ నిలయం అపార్ట్ మెంట్ నందు నిందితుడు అయిన వేముల శ్రీను వాచ్ మెన్‌గా పనిచేస్తూ ఉండగా తన భార్య అయిన లక్ష్మీ నేరం జరిగిన ఇంటిలో పని మనిషిగా పని చేస్తుంది. నిందితుడు సదరు అపార్ట్ మెంట్‌లో ఉన్న ప్రతి ఇంటికీ వెళ్ళి వాటర్ క్యాన్‌లు వేసే వాడు. ఈక్రమంలో ఫిర్యాది ది.10.12.2021వ తేదీన తన సొంత పనుల నిమిత్తం ఊరు వెళ్ళగా, అంతట నిందితుడు సదరు విషయం తెలుసుకొని ఫిర్యాది ఇంటిలో ఎక్కువ మొత్తంలో నగదు ఉంటుందని భావించి ది.11.12.2021వ తేదీన శ్రీను భార్య లక్ష్మీ తన సొంత పనుల నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్న తన అమ్మ గారి ఇంటికి వెళ్ళగా, గతంలో కొవ్వూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో దొంగతనం కేసులో అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళిన నేర చరిత్ర గల నిందితుడు అయిన శ్రీను పథకం ప్రకారం ఇదే అదునుగా భావించి తన భార్య పని చేస్తున్న ఇంటిలో దొంగతనం చేయాలని నిర్ణయించుకుని ది.11.12.2021వ తేదీన రాత్రి 9 గంటలు దాటిన తరువాత ఎవరికీ అనుమానం రాకుండా తనతో ఒక పొలుగును తీసుకుని వెళ్ళి మెయిన్ డోర్ తాళం వద్ద కొట్టగ తాళం చెక్క ఊడి తలుపు తెరుచుకోవడంతో నిందితుడు ఇంటిలోకి ప్రవేశించి అలమారాలో ఉన్న నగదు మరియు బంగారం దొంగిలించి అక్కడ నుండి గుంటూరు జిల్లా పెద్దకాకానిలో ఉంటున్న

*(మిగతాది తరువాత పేజీలో....)*

తన అన్న మహేష్ ఇంటికి వెళ్ళి నేరం గురించి తనకు చెప్పి దొంగిలించిన బంగారం మరియు నగదును అన్నకు ఇవ్వడం జరిగింది. అంతట నిందితుడు ది.15.1.2021వ తేదీన అన్న వద్ద దాచిన కొంత నగదు మరియు బంగార తీసుకుని హైదరాబాద్‌లో ఉన్న తన భార్య దగ్గరకు వెళ్ళుటకు గాను దొంగిలించిన బంగారం వన్‌టౌన్‌లో అమ్మడానికి రావడంతో సి.సి.ఎస్. పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు వేముల శ్రీనుని అరెస్ట్ చేసి, నిందితుడు ఇచ్చిన నేర ఒప్పుదలపై మిగిలిన నగదును తన అన్న అయిన మహేష్ వద్ద స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగింది.

**<u>నేరం చేధించిన విధానం:</u>**

నేరం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదుపై వెంటనే విజయవాడ నగర పోలీస్ కమీసనర్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాలలో విచారణ చేపట్టగా, సదరు అపార్ట్ మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న శ్రీను అతని కుటుంబ సభ్యులు ది.12.12.2021వ తేదీ రాత్రి నుండి కనపడక పోవడం మరియు శ్రీను భార్య ఫిర్యాది ఇంటిలో పని చేస్తున్నట్లు తెలుసుకుని, శ్రీను భార్య లక్ష్మీ యొక్క అమ్మ ఉంటున్న హైదరాబాద్‌కు ఒక బృందం, శ్రీను కోసం ఒక బృందం విజయవాడ పరిసర ప్రాంతాలలో రెండు బృందాలు ఒకరి నొకరు సంప్రదించుకొనుచూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ప్రత్యేక బృందాలు శ్రీను కదలికల మీద నిఘా పెట్టి నిందితుడిని పట్టుకోవడమైనది.

**<u>స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు:</u>**

1) రూ.9,72,500/-ల నగదు
2) 6.7 గ్రాముల బంగారం

పై కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో చురుగ్గా వ్యవహరించిన విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

-- xx --